www.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

అమరావతి

గుంటూరు, కృష్ణా

బుధవారం
3 ఏప్రిల్
2024
పేజీలు 10


# వైసీపీకి రాజకీయ సమాధి కట్టాలి

**● నారాకోడూరు, మంచాల బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ పెమ్మసాని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'నారా కోడూరు అంటే నారా వారి అడ్డా.... నారాకోడూరు అంటే నందమూరి వారి అడ్డా... అలాంటి నారాకోడూరులో నిలబడి మాట్లాడడం నిజంగా నా అదృష్టం.' పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు మండలంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూళిపాళ్ల నరేంద్రతో కలిసి డా. పెమ్మసాని నారాకోడూరులో మంగళవారం మాట్లాడారు. 'ఈ ప్రాంత యువత ఉద్యోగాలు కావాలని అడిగితే, జగన్ ప్రభుత్వం ఒక్క ఇండస్ట్రీ స్థాపించడం కోసం అయినా ప్రయత్నం చేసిందా? ప్రభుత్వ వ్యవస్థల్లో అత్యంత తక్కువ వేతనాలు అందుకుంటున్న అంగన్వాడీల కంటే తక్కువగా వాలంటీర్లకు ఈ జగన్ రూ.5 వేల జీతం ఇస్తున్నారు. పరిపాలన చేయవయ్యా జగన్ అంటే బటన్ నొక్కుతూ కూర్చున్నారు. ఆ బటన్ నొక్కడానికి ఏ ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నా చాలు, నువ్వు ఎందుకు అయ్యా జగన్! మహిళల పాలిట మద్యం మహమ్మారిగా మారిందని చెబుతూ, మూడు దశల్లో అంతమొందిస్తానని జగన్ అప్పట్లో హామీ ఇచ్చారు. సీఎం అయ్యి ఐదేళ్లు గడుస్తున్నా అంతమొందించకపోగా, మూడుసార్లు మద్యం రేట్లు పెంచుకుంటూ పోయారు. కాలువలను కన్నీళ్లు పెట్టించిన ముఖ్యమంత్రి ఈ జగన్. కాలువలకు నీళ్లు నింపాలన్న ప్రణాళిక కూడా తెలియని ఈ ప్రభుత్వానికి ప్రజలను

2 లో





## కృష్ణా జిల్లా కలెక్టర్‌కు
# టీడీపీ నేతల వినతి

**పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయాలని వినతి**

**జగన్ ప్రభుత్వం ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వాల్సిందే**

**పింఛన్‌దారులే లక్ష్యంగా వైసీపీ నాయకుల కక్షసాధింపులు : టీడీపీ నేతలు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే వెంటనే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముంగిట వాలంటీర్లు పెన్షన్ పంపిణీ విషయాన్నీ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు అని ఎన్నికల కోడ్ అమలలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలైన వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలుగుదేశం పార్టీ కోరితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తూ పెన్షన్లు సచివాలయంలో కొచ్చి తీసుకోవాలని దుర్మార్గమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలి సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్దిదారులకు ఇళ్ల వద్దనే యుద్ధ ప్రాతిపదికన

2

# జగనన్నతోనే..
## రాష్ట్రానికి మేలు

- బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం సాకారంలి
- పేదలంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వెంటే
- స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలోకి చేరికలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాత్రమే మన రాష్ట్రానికి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలంతా నమ్ముతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు అమరావతి రోడ్డు, 49వ డివిజన్, పోస్టల్ కాలనీలో దాదాపు 100 మందికిపైగా బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఎస్పీ నగర అధ్యక్షుడు చింతా రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు మంత్రి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బడుగు, బలహీనవర్గాల వారి అభ్యున్నతి సాధించారని తెలిపారు. సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు చేరాయని చెప్పారు. కులం, మతం, పార్టీ అనే ఏ తేడా లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందాయని పేర్కొన్నారు.

మిగతా 2లో




ఏపీలో పలువురు ఉన్నతాధికారులపై
# ఈసీ బదిలీ వేటు

2 లో

# 3 నుండి పింఛన్లను పంపిణీ



**వికలాంగులు, తీవ్రమైన అనారోగ్యం, వీల్ చైర్‌కు పరిమితమైన వారు, యుద్ధవీరుల వృద్ధ వితంతులకు ఇంటి వద్దే పంపిణీ..**

**జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు**

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

### కృష్ణా జిల్లా కలెక్టర్‌కు టీడీపీ నేతల వినతి

ఫించన్లు అందించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 4000 రూపాయల పెన్షన్ అమలు చేస్తూ ఇంటి వద్దకే వచ్చి ఇచ్చే ఏర్పాటు చేస్తామని నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు కుంచే దుర్గాప్రసాద్ నాని, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ అక్కుమతి రాజా, ఫ్లోర్ లీడర్ సమత కీర్తి, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, గోపు నరేష్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## 3 నుండి పింఛన్లను పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాలను పాటిస్తూ రాష్ట్ర ఉన్నతాధికారుల మార్గదర్శకాల మేరకు ఈనెల 3వ తేది బుధవారం నుండి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని, వికలాంగులు, తీవ్రమైన అనారోగ్యం, వీల్ చైర్ కు పరిమితమైన, యుద్ధవీరుల వృద్ధ వితంతులకు ఇంటి వద్దే పంపిణీతో పాటు మిగిలిన వారికి పెన్షన్ దారుల సమీపంలోని సచివాలయాల ద్వారా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా పింఛన్ల పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరేట్ నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 71 వేల మందికి సామాజిక భద్రతా పించన్లను పంపిణీ చేయవలసి ఉందన్నారు. పెన్షన్ పంపిణీపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మార్గదర్శకాలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మానవతా సమస్యల దృష్ట్యా వికలాంగులకు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ లేవలేని స్థితిలో ఉన్నవారికి, మంచం పట్టి వీల్ చైర్ కు పరిమితమైన వారికి, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరుల వృద్ధ వితంతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వారి ఇంటి వద్దనే పెన్షన్లు అందజేయాలన్నారు. మిగిలిన వారికి వారు నివాసం ఉంటున్న సమీపంలోని గ్రామ వార్డు సచివాలయలలో అందజేయాలన్నారు. పెన్షన్లు అందజేయడంలో కేవలం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మాత్రమే పెన్షన్లు పంపిణీ చేయాలని ఈ విషయంలో మరెవరి జోక్యం ఉండరాదని ఎన్నికల ప్రవర్తన నియమావళి రాష్ట్ర ఉన్నతాధికారుల మార్గదర్శకాలు ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించి విమర్శలకు తావులేకుండా పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డి ఆర్ డి ఎ పిడి కె. శ్రీనివాసరావు, జిల్లాకు చెందిన యంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## ఏపీలో పలువురు ఉన్నతాధికారులపై ఈసీ బదిలీ వేటు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తోన్న అంశంపై కొందరు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఈసీ బదిలీ వేటు వేసింది. ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలకు సంబంధించి కూడా వేటు వేస్తూ ఆదేశాలిచ్చింది. ముగ్గురు ఐఏఎస్‌లతోపాటు, ఆరుగురు ఐపీఎస్‌లను బదిలీ చేసింది. వీరిలో ప్రకాశం ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ జాషువా, అనంతపురం ఎస్పీ అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఉన్నారు. ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నారన్న ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారులుగా ఉన్న 3 జిల్లాల కలెక్టర్లపై కూడా వేటు వేశారు. ఐఏఎస్ అధికారుల్లో కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, అనంతపురం జిల్లా అధికారి గౌతమి, తిరుపతి ఎన్నికల అధికారి లక్ష్మీషా ఉన్నారు. ఈమేరకు ఈసీ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అత్యవసర నోట్ పంపింది. బదిలీ అయినవారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు సాయంత్రం 5గంటల్లోగా బదిలీ చేయాలని, కింది స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. బదిలీ అయిన జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీల నియామకానికి ముగ్గురు చొప్పున పేర్లను కమిషన్‌కు పంపాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు.

# వైసీపీకి రాజకీయ సమాధి కట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ఓటు అడిగే హక్కు ఉందా? పేదలకు చెందవలసిన ఆర్థిక వనరులను అడ్డగోలుగా తవ్వి, అవినీతి సొమ్ముగా ఈ ప్రభుత్వం మార్చుకుంది. ఆ అవినీతి సొమ్ముతోనే సోషల్ మీడియా ద్వారా వైసిపి తన మైలేజ్ పెంచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఎన్ని అడ్డదారులు తప్పైనా సరే వైసీపీని మళ్లీ గెలిపించుకోవాలని ఈ జగన్ ప్రయత్నిస్తున్నారు. పరిటాల రవి వంటి మంచి నాయకుడిని పొట్టన పెట్టుకున్నా, తెలుగుజాతిలో ఫ్యాక్షనిజం ఉండకూడదని అనుకున్నారే తప్ప అధికారం చేతిలో ఉన్నా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఈ జగన్ ను నాశనం చేయాలని అనుకోలేదు. మనస్ఫూర్తిగా నారాకోడూరు ప్రజలు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, వైసిపికి జగన్ కు రాజకీయ సమాధి కట్టాలని కోరుకుంటున్నాను. నేను ఏదీ ఆశించి రాజకీయాల్లోకి రాలేదు. నాకు ఒక్క అవకాశం ఇస్తే మీ రుణం తీర్చుకుంటాను.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.

మంచాల గ్రామ పర్యటనలో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మండే సూర్యున్ని అరచేతిలో పట్టి ఆపగలమా! పవన్ కళ్యాణ్ ను ఇంట్లో ఉంచి ఆపగలరా! అని జగన్ ను అడుగుతున్నాను. అభివృద్ధి రూపంలో నేను, నరేంద్ర కలిసి ఓటర్ల రుణం తీర్చుకుంటాం. అందరికీ తెలుసు కిలారు రోశయ్య ఈ ఐదేళ్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఏం పని చేశారని, ప్రజలకు ఏం మేలు చేశారని, ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నారు? ప్రజలకు సమాధానం ఇవ్వాలి. ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైకాపా అరాచకం పాలన అంతం కావాలి. అభివృద్ధి జరగాలి. వ్యవసాయం, తాగు, సాగునీటి సరఫరా, రైతాంగం, పరంగా ఈ ఐదేళ్లలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాము. కొడాలి నాని, అంబటి రాంబాబు లాంటి వాళ్లకి మంత్రి పదవి ఇవ్వటం, చంద్రబాబుని తిట్టించడం... ఈ ఐదేళ్లు ఇదే జరిగింది. నీళ్లు లేకపోవడం వలన తెల్ల జొన్న సాగు, దిగుబడి పడిపోయింది. వ్యవసాయం గురించి నీటి సరఫరా గురించి అవగాహన లేని మంత్రులకు ఉన్న ఒకే ఒక పని బూతులు తిట్టడం. నియోజకవర్గంలో రైతాంగం ఎన్నో నష్టాలను ఎదుర్కొంది. చంద్రబాబు హయాంలో రైతులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందజేసింది. కాబట్టి నేను అందరిని కూడా జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క ప్రోత్సాహం అందలేదని గుర్తుంచుకోవాలి. అందరు కూడా విజ్ఞప్తి టిడిపి జనసేన బిజెపి కూటమి కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించింది. అందులో బీసీలకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించింది' అని పొన్నూరు నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి మంచాల గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాస రావు, జనసేన పార్టీ చేబ్రోలు మండలం అధ్యక్షుడు చందు శ్రీరాములు, పొన్నూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పున్నారావు, చేబ్రోలు మండల టిడిపి అధ్యక్షుడు మహిళా వెంకటరామరాజు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రానికి మేలు

(మొదటిపేజీ తరువాయి)

ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ వైద్యుడే వచ్చి వైద్యం అందించే గొప్ప రోజులు జగనన్న పాలన వల్లనే వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి ఎస్సీ, బీసీ, ముస్లిం మైనారిటీ లతో పాటు ప్రతి పేద ఇంటికి ఈ రోజు వాలంటీరే స్వయంగా వచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని, ఇదే నిజమైన సామాజిక సాధికారత అంటే అని వెల్లడించారు. అధికార పదవులు, నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ పనులు, చట్టసభలు... ఇలా అన్నింటిలోనూ జగనన్న సింహభాగం ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ముస్లిం మైనారిటీలకే దక్కేలా చేశారని వివరించారు. అందుకే అన్ని పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి వలసల ప్రవాహం కొనసాగుతోందని చెప్పారు. మిగిలిన పార్టీలన్నీ ఖాళీ అవుతున్నాయన్నారు. టీడీపీ కూటమిలో మిగిలేది కేవలం పెత్తందారులు మాత్రమేనని తెలిపారు.

#### గుంటూరు పశ్చిమలో వార్ వన్‌సైడే

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయమని, వార్ వన్‌సైడే అని ఎమ్మెల్యే మద్దాలి గిరి తెలిపారు. ఏకంగా 6లక్షల కోట్ల రూపాయల లబ్ధిని డీబీటీ ద్వారాగానీ, నాన్‌డీబీటీ ద్వారా గాని ప్రజలకు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశ చరిత్రలో ఒక్క జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే కనిపిస్తారని చెప్పారు.

#### జగన్ వెంటే జనం : ఎమ్మెల్సీ ఏసురత్నం

ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ జగన్ వెంటే జనమంతా ఉన్నారని ఎమ్మెల్సీ ఏసురత్నం తెలిపారు. పెత్తందారులంతా ఏకమై జగనన్న ఓడించాలని చూస్తున్నారని, వీరి ఆటలు సాగవని ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ ప్రజల మేలు కోసం ఎందాకైనా పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని చెప్పారు.

#### జగన్‌తోనే పేదలకు న్యాయం

బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు వర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గొప్ప పరిపాలనను అందిస్తున్నారని కితాబిచ్చారు. ఆయన తోనే పేదలకు మంచి జరుగుతుందని నమ్మే తాము వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా తాము కృషి చేస్తామని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విడదల రజిని గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో బీఎస్పీ నగర అధ్యక్షుడు రాంప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు, బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు వర్ధన్‌తోపాటు బహుజన సమాజ్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి విజయకుమార్, పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, డాక్టర్ సీఎస్ రావు, తేజ, సాధిక్, జాన్సన్, మహేంద్ర, అరుణ, సాదిక్, స్వామి, శ్రీనివాస్, శేఖర్, దినేష్, లెనిన్, అనిల్, ఫాతిమా, బ్యూల, అనూష, జాన్, రాజకుమారి, పూర్ణిమ, శివకుమార్, అనూరాధ, దేవదాస్, పలు బహుజన, దళిత, ప్రజా సంఘాల నాయకులు పార్టీలో కొత్తగా చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

#### పట్టాభిపురంలో 200 మంది వైసీపీలో చేరిక

పట్టాభిపురంలో స్థానిక పార్టీ ఇన్‌ఛార్జి టీవీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి ఏకంగా 200 మందికిపైగా కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ ఆటలు ఇక సాగవని చెప్పారు. గుంటూరు పశ్చిమలో వైసీపీ జెండా ఎగురేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, ఎమ్మెల్సీ ఏసురత్నం, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు తదితరులు పాల్గొన్నారు. జనసేన, టీడీపీల నుంచి జిలాని, బాలకృష్ణ, సుజాత, సత్యనారాయణ, కోటేశ్వరరావు, కడియం ఆంజనేయులు, సురేష్, స్వాములు, దానియేలు, వినయ్, ఆచారి తదితరులు వైసీపీలో చేరినవారిలో ఉన్నారు.

# నీ కుటుంబానికి నువ్వే పెద్దదిక్కు ...

**గన్నవరం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా ఎస్పీ అధాన్ నయీం అస్మీన్ ఐపీఎస్, గన్నవరం డిఎస్పి జయ సూర్య యొక్క ఆదేశాలపై సోమవారం గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు, వారి యొక్క సిబ్బందితో కలిసి గన్నవరం లో ఆటో డ్రైవర్లతో రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ గతంలో చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణ సాధనాలు రిక్షాలు కాలినడకన వెళ్లే వాళ్లని ఆధునిక కాలంలో ఆటో రిక్షాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత త్వరితగతిన ప్రజలు వారి యొక్క గమ్యస్థానాలకు చేరాలంటే ప్రతి దగ్గర కూడా ఆటో రిక్షాలను ఆశ్రయిస్తున్నారని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని, ఆటోలను రోడ్డుపై అడ్డంగా ఉంచకుండా నిర్మిత ప్రదేశాలలోనే ఆటోలను నిలుపుకోవాలని, ఆటో డ్రైవర్లు ఆటోలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలి అని, ఆటోలను డ్రైవర్లు ప్రమాద రహితముగా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితముగా గమ్యస్థానాలకు చేర్చాలని, గన్నవరం పరిసర ప్రాంతాలలో నేషనల్ హైవే 16 ఉండుటవలన ఆటో డ్రైవర్లు అతి జాగ్రత్తతో ఆటోలను నడపాలని, ఆటో డ్రైవర్ లు రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ ఉండాలని అపసవ్య( రాంగ్ రూటులో) దిశగా ఆటోలను నడపరాదని, ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ కలిగి ఉండడం వలన కలిగే ఉపయోగాలను గురించి ఆటో డ్రైవర్లకు ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు.



ప్రపంచానికి నువ్వు ఒక్కడివే కాకపోయినా నీ కుటుంబానికి నువ్వే పెద్దదిక్కువని ప్రతి ఒక్కరు గ్రహించి రహదారి నియమ నిబంధనలను పాటిస్తూ ఆటోలను నడపాలని ఆటో డ్రైవర్లకు ఇన్స్పెక్టర్ హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ ప్రసాద్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం





**విజయవాడ మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం నిర్వహించటం జరిగినది. కార్యక్రమంలో భాగంగా బాలల పుస్తకాలు ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగినది, పాఠశాల విద్యార్థుల చేత పుస్తకాలు చదివించడం జరిగింది. గ్రంథ పాలకురాలు రమాదేవి మాట్లాడుతూ "పుస్తకం అమ్మలా లాలిస్తుంది, నానల ఆదరిస్తుంది, భోదకుడిల బోధిస్తుంది, స్నేహితుడిల అక్కున చేర్చుకుంటుంది అని తెలిపారు.

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకము కొనుక్కో, మంచి పుస్తకం మంచి మిత్రుడు లాంటిది, ఒక మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది" అని కందుకూరి వీరేశ లింగం చెప్పిన మాటలు అక్షర సత్యాలు అని అన్నారు. పది మందితో వృధా కాలక్షేపం చేసేబదులుగా ఒంటరిగా కూర్చుని ఒక మంచి పుస్తకం చదవటం మంచిది అని తెలిపారు. చరిత్రలో ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగిన వారు చెప్పే మొదటి మాట పుస్తకాలు చదవటం వల్ల మా జీవితం మలుపు తిరిగింది అని, పుస్తక పఠనం వల్లనే ఇప్పుడీ స్థాయిలో ఉన్నామని తెలిపిన సందర్భాలు కోకొల్లలు అని పేర్కొన్నారు. కావునా అటువంటి ఎన్నో మంచి పుస్తకాలు గల గ్రంథాలయంలో చదువుకుని మీరంతా గొప్ప స్థాయికి ఎదగాలి అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులూ, గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి, సిబ్బంది కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం ప్రారంభం



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఒకటి ఏడు వార్డులలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం ప్రారంభించారు. ముందుగా రామాలయం,శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.పట్టణంలో వైసీపీ పాలనలో అవినీతి తప్ప మరేం అభివృద్ధి లేదు.వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుంది. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబునాయుడు 4,000 రూపాయలు పెన్షన్ ఇస్తారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో గెలుపు కోసం చేయని అసత్య ప్రచారాలు లేవు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బిజెపి కూటమిని గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జై భీమ్ శ్రీనివాస్



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా, విద్య పరంగా,న్యాయపరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి, విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలు పర్యటిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని అన్నారు.ప్రజల యొక్క సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి రాత్రి, పగలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు. నేను ఎమ్మెల్యే అయితే మీ ఇంట్లో సొంత వ్యక్తి ఎమ్మెల్యే అయినట్లుగా, గుర్తించాలి గమనించాలని ప్రజలందరినీ ప్రార్థించినారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస కోరారు.



## కొత్త పార్టీలను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** పొత్తు పార్టీలను, చిత్తుచిత్తుగా ఓడించడానికి. ప్రజలు సిద్ధంగా ఉన్నారని నందిగామలో తెలుగుదేశం పార్టీ కూకటి వేళ్ళతో పెకలించడానికి ప్రజలు సిద్ధమయ్యారు అని డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు.పట్టణంలో 4 వ వార్డు నీచుగడ్డ ప్రాంతంలో సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీ నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన 20 కుటుంబాలను పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్సీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తే ఓర్వలేని తనంతో కుట్రల పన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు.నందిగామ మున్సిపాలిటీలో వడ్డెర కులస్తులకు 3 స్థానాల్లో కౌన్సిలర్లుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. అదే వడ్డెర కులస్తులకు వైస్ చైర్మన్ గా అనంతరం చైర్మన్ గా అవకాశం కల్పించాం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగనన్న పాలనలోనే ఆత్మగౌరవం రాజ్యాధికారం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో తంగిరాల సౌమ్య



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** మండలం లోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి ప్రచార హోరులో ఎన్డీఏ కూటమి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య సాగిపోతున్నారు. ప్రతి ఓటర్ ను ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుకే తమ అమూల్యమైన ఓటును వేసి ఎన్డీఏ కూటమి బలపరిచిన విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్ని, తనను గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## దేశమంతటా మార్కెట్‌ను విస్తరించనున్న న్యూగో



**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థిరమైన మాస్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్ గ్రీన్‌సెల్ మొబిలిటీ న్యూగో, తమ కార్యకలాపాల గణనీయమైన విస్తరణను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. పర్యావరణ అనుకూలమైన, సౌకర్యవంతమైన సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి వ్యూహాత్మక చర్యగా, న్యూగో ఇప్పుడు భారతదేశం అంతటా వందకు పైగా నగరాలు, బహుళ మార్గాల్లో సేవలను అందిస్తోంది. ఈ సందర్భంగా గ్రీన్‌సెల్ మొబిలిటీ ఎండీ అండ్ సీఈవో దేవేంద్ర చావ్లా మాట్లాడుతూ, పర్యావరణ అనుకూలమైన, సాంకేతికతతో నడిచే మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా నగరాంతర ప్రయాణాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వ్యూహాత్మక చర్య చక్కగా సరిపోతుందని అన్నారు. కొత్త మార్గాలు, సౌకర్యాల ప్రవేశంతో, టెయిల్‌పైప్ ఉద్గారాలను తగ్గించడానికి, అందరికీ పచ్చని భవిష్యత్తును నిర్ధారించడానికి చురుకుగా సహకరిస్తూ అతిథులకు ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

## మెరుగైన ఫార్ములాతో కొత్త కోల్గేట్ యాక్టివ్ సాల్ట్




**విజయవాడ మేజర్ న్యూస్ :** నోటి సంరక్షణలో అగ్రగామిగా ఉన్న కోల్గేట్- పామోలివ్ (ఇండియా) లిమిటెడ్, మెరుగైన సూత్రీకరణతో, ప్రారంభ దశలోనే నోటి పరిశుభ్రత పరిష్కారాలను అందించేందుకు కొత్త కొలమానాలను నెలకొల్పేందుకు కోల్గేట్ యాక్టివ్ సాల్ట్‌ను విడుదల చేశామని ప్రకటించింది. కోల్గేట్ యాక్టివ్ సాల్ట్‌ను 2005లో విడుదల చేసినప్పటి నుంచి, భారతీయుల నోటి సంరక్షణ సంప్రదాయాలలో భాగంగా ఉన్న ఉప్పు ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తూ, ప్రారంభ దశలోనే నోటి సమస్యలను పరిష్కరించడం ద్వారా దేశానికి తన వంతు సేవను అందిస్తోంది. తమిళనాడులో కోల్గేట్ నంబర్ వన్ బ్రాండ్‌గా ఉంది. ఈ వారసత్వంపై ఆధారపడి, కొత్త కోల్గేట్ యాక్టివ్ సాల్ట్ నోటి సమస్యలను ప్రారంభ దశలోనే తొలగించేందుకు మెరుగైన, మరింత శక్తివంతమైన ఫార్ములాను పరిచయం చేస్తోంది.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందే శ్రీరామమూర్తిని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన అందే శ్రీరామమూర్తిని అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. గత 10 సంవత్సరాలుగా అందే శ్రీరామమూర్తి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలను తూచా తప్పకుండా తన శక్తి కొలది నిర్వహిస్తూ ఉండటంతో పార్టీ తన సేవలను గుర్తించి టిక్కెట్ కేటాయించడం జరిగిందని టిక్కెట్ కేటాయించినందుకు గానూ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిలకి డిసిసి అధ్యక్షులు వింతా సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. పి.సి.సి అధ్యక్షురాలు షర్మిల ప్రభావం రాష్ట్రంలో ఎంతగానో మార్పులు కనిపిస్తున్నాయని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని అందే విడుపులపాయ నుండి ఫోన్ సమాచారం తెలియచేశారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు ముగించుకొని యింటికి వెళ్తున్న మహిళా ఉద్యోగి తన బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురైన మహిళ. రోడ్డు పక్కనే నిస్సహాయతగా పడి వుండగా ప్రచారానికి వెళ్తూ పరిస్థితిని గమనించిన పేర్ని కిట్టు హుటాహుటిన తన ప్రచారాన్ని వాయిదా వేసుకొని తన సొంత వాహనంలో బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. బాధిత బంధువులకు సమాచారం అందించి తాను బైక్ పై ప్రచారానికి బయలుదేరి వెళ్ళారు. హాస్పిటల్ లో తన పరిస్థితిని గమనించి తగిన సహాయం అందించాలని తన మనుషులను ఆదేశించిన పేర్ని కిట్టు. బాధితురాలి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని పేర్ని కిట్టు కోరారు.



## మండలికి జనసేన, టీడీపీ నాయకులు ఘన స్వాగతం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సోమవారం జనసేన పార్టీలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిఠాపురంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువాను కప్పుకుని అవనిగడ్డకు మొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా జనసేన, టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రారంభం నుండి అడుగడుగునా వీర మహిళలు, జనసైనికులు, టీడీపీ, బిజెపి నేతలు వీరతిలకం దిద్ది పూలమాలలతో ముంచెత్తారు. అవనిగడ్డలో సోమవారం రాత్రి దివిసీమ గాంధీ దివంగత మంత్రి మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి మండలి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకుల నుండి వేదాశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం భారీ ర్యాలీగా మండలి బుద్ధప్రసాద్‌ను నివాసానికి తీసుకువెళ్ళారు.

## మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మతీన్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ మతీన్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న మతీన్ 1999 నుండి కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్‌గా, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్‌గా, రెండు పర్యాయాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా, పెడన నియోజకవర్గ పరిశీలకునిగా సేవలందించారు. మతీన్ అభ్యర్థిత్వం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు



**మొవ్వ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి పి. శ్రీకాంత్ పర్యవేక్షణలో పామర్రు సి. ఐ వి. సుబాకర్ ఆధ్వర్యంలో నిడుమోలు అవిరిపూడి, అయ్యంకి శివారు కారకంపాడు, పెదపూడి గ్రామాల్లో మంగళవారం కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వొద్దని సూచించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ పలువురు సిబ్బంది కేంద్ర పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ఫ్లాగ్ మార్చ్



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నామ‌ు అని భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ఆదేశాల మేరకు డి.సి.పి. కె.శ్రీనివాస రావు పర్యవేక్షణలో నందిగామ ఏ.సి.పి. డా. బి.రవికిరణ్ ఆధ్వర్యంలో నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనిష్ ఎస్.ఐ.లు, సుమారు 100 మంది సివిల్,ఏ.ఆర్. పారామిలటరీ బలగాలు, ఏ.పి.ఎస్.పి. పోలీస్ వారితో నందిగామ పట్టణములో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. డా.బి.రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

# ఓటమి భయంతో గొడవలు సృష్టిస్తున్న టీడీపీ నాయకులు





**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుకి ఎన్నికల ప్రచారంలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నేతలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులకు తెగబడుతున్నారు అని ఎమ్మెల్సీ డాక్టర్ అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాడిలో గాయాల పాలైన వైసిపి కార్యకర్తలు వినుకొండ రామారావు, షేక్ కాజాలను పరామర్శించారు. అనంతరం ఏ.సి.పి కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై ఎటువంటి దాడులకు దిగుతారో ఎంత అవమానకరంగా దూషిస్తారో... అనటానికి ఈ ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు.దాడి చేసిన నిందితులు నందిగామలో స్థానికులు కూడా కాదు, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన వారు ప్రధాన నిందితుడిగా ఉన్న నల్లాని కిషోర్ పై చందర్లపాడు పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదయి ఉన్నాయి, బైండోవర్ కేసులు కూడా ఉన్నాయి అనేక కేసుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్నాడు. గత వారం రోజులుగా నందిగామ పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలను కులం పేరుతో దూషిస్తూ.... అసభ్యకర పదజాలంతో... సభ్య సమాజం తలదించుకునే విధంగా... బూతులు తిడుతూ అవమానకరంగా నల్లాని కిషోర్, నరసింహారావు అనే వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గొడవకు దిగారు.ఎస్టీ, మైనారిటీలపై దాడు జరిగితే మాజీ ఎమ్మెల్యే పెత్తందారులకు అండగా నిలవడం హేయనీయం ఆ పెత్తందారులు వైసిపి పార్టీ నేతలను లేబర్ గాళ్లు అలగా గాళ్లు అంటూ దూషించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది అని ఘంటా పదంగా చెబుతున్నాం. తెలుగుదేశం పార్టీ అంటే పెత్తందారుల పార్టీనే బడా బాబుల పార్టీనే అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో టీడీపీని మరింత బలోపేతం చేయాలి



**గన్నవరం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయిలో మరింత పటిష్టవంతంగా తయారు చేయాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు బూత్ లెవెల్ నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక బుద్ధవరం రోడ్లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం గన్నవరం మండలంలోని ఆయా గ్రామాల బూత్ లెవల్ ఏజెంట్లతో యార్లగడ్డ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా బూత్ ఏజెంట్లు, కూటమిలోని మూడు పార్టీల నాయకులతో సమీక్ష జరిపి ఆయా గ్రామాల్లో పార్టీ బలాలు, బలహీనతలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, వారందరిని సమన్వయ పరిచి టీడీపీకి అనుకూలంగా ఓటు వేసేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం సమర్థతపై ప్రజలు అనుకూలంగా ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు వల్ల సాధ్యమనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గ్రహించారని యార్లగడ్డ తెలిపారు. అటు ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఇటు టీడీపీ అనుకూల ఓటును బూతు వరకు తీసుకొచ్చి ఓటింగ్ చేయించాల్సిన బాధ్యత బూత్ లెవల్ నాయకులు, మూడు పార్టీల నాయకులపై ఉందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అందరు సమన్వయంతో, సమిష్టిగా పనిచేసి భారీ మెజార్టీతో విజయం సాధించి ఈ సీటును భువనమ్మకు కానుక గా ఇద్దామని వెంకట్రావ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజ కవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బిజెపి నాయకులు నాదిండ్ల మోహన్, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, మహిళా నాయకులు మండవ లక్ష్మి, దొంతు చిన్న, గన్నవరం టౌన్ పార్టీ అధ్యక్షుడు జస్తి శ్రీధర్, గూడపాటి తులసీమోహన్, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, తుళ్లిమిల్లి జాన్సి లక్ష్మీ, మద్దినేని వెంకటేశ్వరావు, పొట్లూరి బసవరావు, కంబంపాటి కోటేశ్వరావు, షేక్ రఫీ, బూత్ ఏజంట్లు బూత్ ఇన్ ఛార్జ్ లు మండలంలో అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ చేయాలని టీడీపీ నిరసన



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిలిచిపోయిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే కొనసాగించాలని సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని నిరసన గళాన్ని వినిపించి వినతి పత్రాన్ని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండలం అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ మన్నే కళావతి తదితర నాయకులు మాట్లాడుతూ 1 వ తేదీ అందించాల్సిన పెన్షన్ ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల 2 వ తేదీ వచ్చినప్పటికీ వృద్ధులకు, వికలాంగులకు, చర్మకారులకు,డప్పు కళాకారులకు, వృద్ధ కళాకారులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు, పెన్షన్ సొమ్ము అందక ఇబ్బంది పడుతుంటే చూసి ఓరిమి పట్టలేక నందిగామ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఎంపీడీవోకి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ ప్రభుత్వ పాలకుల చేతి వాటానికి అలవాటు పడి ఇలా నిర్ణయం తీసుకొని ప్రతిపక్షాల మీద బురద చల్లాలని చూస్తున్నారని అలా చేస్తే గోడకు కొట్టిన బంతిలా ఆ బురద ప్రభుత్వం మీద, ఎవరైతే నిర్ణయం తీసుకున్న అధికారులు ఉన్నారో వారి మీదే పడుతుందని హెచ్చరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి ఇప్పటికే పెన్షన్లు పంపిణీ ఆలస్యమైంది. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేపట్టి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన అందించటమే జై భారత్ నేషనల్ పార్టీ లక్ష్యం



**పెదకాకాని మేజర్ న్యూస్:** ప్రజలకు మంచి చేయాలని సంక్షేమ పాలన అందించాలని లక్ష్యంతోనే జై భారత్ నేషనల్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ పొన్నూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వరికుంట రోశయ్య పేర్కొన్నారు. మంగళవారం వరికుంట రోశయ్య ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గ గుంటూరు జిల్లా నుండి పలువురు యువకులు జై భారత్ నేషనల్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో రోశయ్య మాట్లాడుతూ ప్రస్తుత పార్టీలు ధన దాహంతో పనిచేస్తున్నాయని, ఎన్నికైన ప్రజా నాయకులు దోచుకోవటం దాచుకోవటానికి అలవాటు పడ్డారని సంక్షేమాన్ని సుపరిపాల నను ప్రజా శ్రేయస్సును గాలికి వదిలేస్తున్నారని, ఈ పద్ధతి మార్పు కోసమే జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన జై భారత్ నేషనల్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. సామాజిక స్పృహ సేవ చేయాలని భావన కలిగిన యువతకు సీట్లు ఇచ్చి వారిని ప్రజా మద్దతుతో గెలిపించి అసెంబ్లీకి పంపిం చాలని లక్ష్యంతో తనను పొన్నూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా జెడి లక్ష్మీ నారాయణ నియమించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో యువత మేలుకొని తమ ఓటును సరైన మార్గంలో వినియోగించుకోవాలని డబ్బుకు మద్యానికి కులానికి ఓట్లు అమ్ముకోకుండా ప్రజలకు ఎవరైతే నిజంగా సేవ చేస్తారో ప్రజల కు న్యాయం అందిస్తారు అలాంటి వారి పక్షాన నిలబడి వారికి ఓటు వేసి మద్దతు పలకాలని కోరారు. అవినీతిరహిత పాలన అందించడమే లక్ష్యంగా జై భారత్ నేషనల్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు పొన్నూరు నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అన్నిటిని జై భారత్ నేషనల్ పార్టీ అధినేత జెడి లక్ష్మీనారాయణకు వివరిం చడం జరిగిందని, తమ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపిస్తే తాము అధికారంలోకి రాగానే ఉచిత విద్య ఉచిత వైద్యం తో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆదుకోవడం పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకు వచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపడానికి కృషి చేస్తామని రోశయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్ మోసే చిట్టి బాబు వేణు రవితేజ సతీష్ అనిల్ బాలరాజు అనుమలపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన వైసీపీ క్షుద్ర రాజకీయాలు

**పింఛన్ల పంపిణీపై వైసీపీది విషప్రచారం**

**ఎండల్లో వృద్ధులకు జరగరానిది జరిగితే వైసీపీదే పూర్తి బాధ్యత**

**జనసేన శ్రేణులకు జిల్లా అధికార ప్రతినిధి పిలుపు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అధికారం కోసం ఎంతటి దారుణాలకైనా, మారణ హోమాలకైనా వెనుకాడని వైకాపా నేతల క్షుద్ర రాజకీయాలు పరాకాష్టకు చేరాయని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మండిపడ్డారు. సామాజిక పింఛన్ల పంపిణీని కావాలనే ఆలస్యం చేస్తూ విపక్షాలపై కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ తీరుపై ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పింఛన్ల పంపిణీపై వైసీపీ విషప్రచారం చేస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ శ్రేణులు బలంగా తిప్పికొట్టాలని కోరారు. తమ స్వార్ధ రాజకీయాల కోసం అవ్వా తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు వైసీపీ నరకం చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకోవటానికి, తరతరాలకు సరిపడా దాచుకోవటానికి డబ్బుంది కానీ పేదలకు ఇవ్వటానికి లేదా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసేందుకు సరిపడా సచివాలయం సిబ్బంది ఉన్నా కావాలనే ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. పింఛన్ల పంపిణీ సచివాలయంలో చేయాలంటూ సెర్ఫ్ సీఈఓ మురళీధర్ రెడ్డి ఆదేశాలు ఇవ్వటం బాధ్యతారాహిత్యమని ధ్వజమెత్తారు. సచివాలయాల వద్ద కావాలని వృద్దులను,వికలాంగులను నిరీక్షించేలా చేసి దీనికి కారణం విపక్షాలే అంటూ వైసీపీ దుష్ప్రచారం చేయటానికి కుట్రలు పన్నిందన్నారు. ఎండలు మండిపోతున్న సమయంలో వృద్ధులకు జరగరానిది ఏదన్నా జరిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నగదు అందించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆళ్ళ హరి కోరారు. సమావేశంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, కాటూరి శ్రీనివాసరావు, అక్కి రవి తదితరులు పాల్గొన్నారు.

# కారు, బైక్‌ను డీ కొట్టిన ఆర్టీసీ బస్సు



**ఇద్దరి పరిస్థితి విషయం,గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**ఆర్టీసి డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం**

**రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు**

**తెనాలి, మేజర్ న్యూస్:** హనుమానుపాలెం నుంచి గుంటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు రూరల్ మండలం ఖాజీపేట,హాఫ్పేట గ్రామాల మధ్య ఆర్టీసి బస్సు కారు, బైక్‌ను మంగళవారం డీ కొట్టింది.ఈ ఘటనలో బైక్,కారులో ఉన్న ఇద్దరి ప్రయాణికులు తీవ్రమైన రక్తగాయాలైనాయి. గాయపడ్డ ఇద్దరిని 108 ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నుంచి రేపల్లె వెళ్ళటానికి హాఫ్పేట వద్దకు వచ్చాము.మా వెనుక ఒక కారు వస్తుంది. మాకు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు రాంగ్ రూట్ లోకి వచ్చి బైక్ పై ఉన్న మమ్మల్ని, మా వెనుక వస్తున్న కారును అతివేగంతో డీ కొట్టింది. నిర్లక్ష్యంగా, అతివేగంగా హనుమానుపాలెం నుంచి వస్తు రాంగ్ రూట్ లోకి వచ్చి ఎదురుగా వస్తున్న కారును,బైక్ ను ఆర్టీసీ బస్సు డీ కొట్టిందని రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

**ఆర్టీసీ డ్రైవర్లు అతివేగంగా నడుపుతున్నారు**

ఆర్టీసీ డ్రైవర్లు అతివేగంతో బస్సును నడుపుతున్నారని ఇటీవల బస్సుల్లోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగాయని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటోలలో ప్రాణాలకు రక్షణ ఉండదని,ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ఉంటుందని వస్తుంటే వీరు కూడ అదేమాదిరిగా నడుపుతున్నారని వాపోతున్నారు.ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లకు ఏపిఎస్ ఆర్టీసీ అధికారులు శిక్షణ ఇచ్చి వేగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్నికలు నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై శాఖా పరం గా కఠిన చర్యలు తీసుకుం టామని గుంటూరు సౌత్ డీఎస్పీ మెహబూబా బాషా అన్నారు. నగర శివారు నల్లపాడు స్టేషన్ పరిధి పెదపలకలూరు లో మంగళవారం సాయంత్రం ఎన్నికల నిర్వహణ పై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సులో సీఐ నరేష్ కుమార్, ఎస్సై సత్యనారాయణ, పొలిటికల్ పార్టీల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సామరస్యంగా జరగడానికి మీ అందరూ సహకారం ఉండాలని, అందరూ కూడా ఎన్నికల నిబంధనలు పాటించాలి అని కోరారు. ఎవరైనా ఎలక్షన్ నియమావళిని ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో బూట్ క్యాంప్



**మంగళగిరి,మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బుధవారం అంకుర సంస్థల స్థాపనకు సంబంధించిన బ్యూటాక్యాంప్ డెమోను నిర్వహిం చారు. ఏపీ, తెలంగాణా రాష్ట్రాల్లోని పేరున్న కంపెనీల ఇన్వెస్టర్లు,మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈవోలు బ్యూట్ క్యాంపుకు హాజరై ఇంజినీరింగ్ విద్యార్థులు వ్యక్తం చేసిన సృజనాత్మక ఆలోచనలను నమోదు చేసుకున్నారు. ఎస్ఆర్ఎం యూ నివర్సిటీలోని ఎంటర్ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ విభాగం డైరెక్టర్ ఆచార్య సిద్ధార్థ త్రిపాఠీ మార్గదర్శకంలో ఏర్పాటు చేసిన ఈ బూట్ క్యాంప్ లో మొత్తం ఎంపిక చేసిన 60 మంది విద్యార్థులు తమ పరిశోధనా పరమైన ఆలోచనలను పంచుకునేందుకు ముందుకు రాగా అందులో 18 మంది ఫైనల్కు చేరుకున్నారు.వీరిలో ఉత్తమంగా నిలిచిన 10 మందికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున రూ.5 లక్షల నగదు బహుమతులను ప్రదానం చేశా రు. సిక్స్ డీ వర్క్స్ ఫౌండర్ అండ్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి శ్రీకాంత్, హైదరాబాద్ ఏంజిల్స్ సీఈవో సామవేదం రత్నాకర్, మెంటోగ్రామ్ సీఈవో డెబ్ ముఖర్జీ వంటి ప్రఖ్యాత ఇన్వెస్టర్లు కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కు మార్ అరోరా, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయన్బక్షి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు ప్రచారంలో నీరాజనం పడుతున్న ప్రజలు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు వైకాపా అభ్యర్థి అంబ టి మురళీకృష్ణ ప్రచారంలో దూసుకు పోతున్నారు. మంగళ వారం ఆయన పొ న్నూరు పట్టణంలోని 13,14 వార్డుల్లో పర్య టించారు. ఇంటింటికి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండదని వివరిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను పునర్ ప్రతిష్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యా వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తెచ్చినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడ లేని విధంగా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. తెదేపా అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంఘం డైరీ ని అడ్డుపెట్టుకొని ఎన్నికలలో ప్రలోభాలకు పాల్పడుతున్నారని ధూళిపాల ట్రస్ట్ ద్వారా సైకిళ్లు పంపిణీకి రంగం సిద్ధం చేయగా వాటిపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. డీవీసి హాస్పిటల్ లో వైద్యానికి సబ్సిడీలు ఇచ్చి పాల ఉత్పత్తిదారులకు బోనస్‌లు అందజేసి ఎన్నికల్లో లబ్ధి పొందేం దుకు చూస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామా ల్లో వార్డుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తాను వెళ్ళినప్పుడు నీరాజనాలు పడుతున్నారని రానున్న ఎన్నికల్లో గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు వార్డుల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతి కమిటీలు సహకరించాలి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు తూర్పు నియోజక వర్గం పరిధి లోని కొత్తపేట, లాలాపేట, పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధి లో శాంతి కమిటీలతో మంగళవారం గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ ఏఎస్పి నచికేట్ షెల్కే సమావేశాన్ని నిర్వహించినారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి శాంతి కమిటీలు సహకరించాలని ఏఎస్పీ కోరారు. సమావేశంలో మూడు స్టేషన్ ల సిఐలు అన్వర్ భాషా, దేవ ప్రభాకర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో జాతీయస్థాయికి వెల్లలూరు విద్యార్థిని



**పొన్నూరు మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల కు వెల్లలూరుకు చెందిన చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్ తెలిపారు. మార్చి నెల 30,31 తేదీలలో ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లునందు జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో 43 వ విభాగంలో పి. మానస కు స్వర్ణ పథకం 52 వ విభాగంలో కె. లాస్యకు కాంస్య పథకం 57 వ విభాగంలో కె. జీవిత కు కాంస్య పథకం, 69 వ విభాగంలో టి. శిరీష కు రజిత పథకం సాధించారని వెల్లలూరు గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పి డి గా పనిచేయుచున్న డి సరళా దేవి తెలిపారు. పి. మానస జాతీయస్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రమేష్ సీనియర్ ఉపాధ్యాయులు ఎంఎం ఖుద్దూస్ ఉపాధ్యాయ ఉపాధ్యాయ బృందము వీరికి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా టీడీ జనార్ధన్ జన్మదిన వేడుకలు!



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పోలీస్ బ్యూరో సభ్యులు టీ.డీ జనార్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నసీర్ మాట్లాడుతూ జనార్ధన్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తాను. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి శ్రీనివాసరావు. కార్పొరేటర్ యల్లవులు అశోక్. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాసరావు. గోళ్ల ప్రభాకర్. సూరేశ్రీనివాసరావు. మహంకాళి గు నరసింహారావు. మారాసు మురళీకృష్ణ. మహమ్మద్ హఫీజ్ పటాన్ జమీర్ ఖాన్, పుట్టగంటి వెంకట్. గొడుగు శంకర్. యద్దల రమేష్ తూర్పు నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగుపల్లి తండా నుంచి వైసీపీలో చేరిక



**గుంటూరు మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండా గ్రామం నుంచి మేరాజోతూ హరియా నాయక్ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ చేరిన ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులని, వీరికి పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు.

# తాడికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిలకా విజయ్



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ ను ఎంపిక చేసింది. తాడికొండ నియోజకవర్గం ఒక ప్రత్యేకత ఉంది. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆనవాయితీగా వస్తుంది దీంతో ప్రధాన రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపికలు కీలకమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు. దానిలో భాగంగానే తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా తెనాలి శ్రావణ్ కుమార్ ను వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ మంగళవారం తాడికొండ నియోజకవర్గంలో స్థానికుడైనటువంటి చిలకా విజయ్ కుమార్ ను ఎంపిక చేసింది. రాష్ట్రంలో ప్రధానంగా కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వైయస్సార్సీపి తెలుగుదేశం పార్టీలు మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేశాయి అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం స్థానికుడైనటువంటి మాదిగ సామాజిక వర్గానికి చెందిన చిలకా విజయ్ కుమార్ ను రంగంలోకి దింపటం రాజకీయ ఎత్తుగడగా భావిస్తున్నారు. తాడికొండ నియోజకవర్గంలో మాల, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలు ఇరువురు మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల్ని ఎంపిక చేయటంతో మాదిగ సామాజిక వర్గ ఓటర్లు వోకింత ఆలోచనలో పడ్డారు. ఈ నియోజకవర్గంలో ఎప్పుడు ఈ రెండు వర్గాల మధ్య వైరం ఉంటుందన్న విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ నూతనంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన చెందిన చిలక విజయ్ కుమార్‌ను ఎంపిక చేయడంతో రాజకీయ ఓట్ల తీరుతెన్నులు మారే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ముస్లిం మైనార్టీ ఓట్లు కూడా ఉండటం గమనార్హం. ముస్లిం మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులుగా ఉన్నారని తప్పకుండా విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రత్యేక హోదా రాజధాని అమరావతి.పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటం పేదలకు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని అంశాలు రైతుల రుణమాఫీ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని గెలుపు బాటలో పయనిస్తారని చిలకా విజయ్ కుమార్ దీమా వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అనేక రకమైన సమస్యలు పట్ల చిలకా విజయ్ అత్యంత శక్తివంతంగా ఎదుర్కొన్నారు ఎప్పుడు పేదల పక్షాన సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తారు ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం బావుట ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా జక్కా



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జక్కా రవీంద్రనాథ్ కు అవకాశం దక్కింది. జక్కా రవీంద్రనాథ్ దివంగత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఏఐసిసి సభ్యులు జక్కా శ్రీనివాస్ సోదరుడు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ లో ఉన్న జక్కా కుటుంబానికి మరోసారి టికెట్ రావటం పట్ల అభిమానులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. జక్కా రవీంద్రనాథ్ 2014 లో పొన్నూరు మండల జడ్పీటీసీ గా స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి 20 వేల ఓట్లకు పైచిలుకు సాధించారు. 2013 కసుకర్రు గ్రామ సర్పంచ్ గా నిలబడి 7 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆదర్శ రైతు మండలాధ్యక్షులుగా వ్యవహరించిన జక్కా రవీంద్రనాథ్ ప్రస్తుతం కసుకర్రు పిఏ సి ఎస్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. తనకు టికెట్ కేటాయించటం పట్ల జక్కా రవీంద్రనాథ్ స్పందిస్తూ పొన్నూరు కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లుగా వ్యవహరించిన స్వర్గీయులు చిట్టినేని వెంకటరావు, జక్కా శ్రీనివాస్ స్ఫూర్తిని కొనసాగిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి, మార్గదర్శకులుగా నడిపించిన సి డబ్ల్యూ సి మెంబెర్లు యెన్ రఘువీరారెడ్డికి, గిడుగురుద్రరాజు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నిత్యం వెన్నంటే ఉన్న మా ఆత్మీయులు, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఏపీలో పింఛన్ల పంపిణీ..

### ఈసీ మార్గదర్శకాలు జారీ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏపీలో పింఛన్ల పంపిణీపై ఎన్నికల సంఘం విధి విధానాలు ఖరారు చేసింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈఓ ఆదేశాలను సవరిస్తూ ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. బుధవారం నుంచి ఏప్రిల్ 6 వరకు కేటగిరీల వారీగా పంపిణీ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. కొందరికి ఇంటివద్దే ఇవ్వడం తోపాటు, మిగిలిన వారికి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారు, అస్వస్థతకు గురైనవారు, వితంతువులకు ఇంటివద్దే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ సచివాలయాలకు చాలా దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాల వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.27 లక్షల సిబ్బంది ఉన్నట్టు గుర్తించిన ప్రభుత్వం.. సరిపడా ప్రభుత్వ ఉద్యోగులు లేకపోవటంతో రెండు కేటగిరీలుగా పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ సచివాలయాలు పనిచేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నెల 3 తేదీ మధ్యాహ్నం నుంచి ప్రారంభించి ఏప్రిల్ 6 నాటికి పంపిణీ ముగించాలని ఆదేశించింది.

## సీతమ్మ కాలనీని అభివృద్ధి చేస్తాను



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ లోని సీతమ్మ కాలనీకి మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు 28వ డివిజన్ లో సీతమ్మ కాలనీలో జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రతో కలిసి మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా మాధవి మాట్లాడుతూ... సీతమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా డివిజన్ లో తిరిగి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా డివిజన్ డ్రైనేజి, రోడ్ల సమస్య ఉందని, డ్రైనేజి వలన రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మాధవి మాట్లాడుతూ... డివిజన్ లో ఇప్పటికి మట్టి రోడ్లు ఉన్నయని, డ్రైనేజి వ్యవస్థ లేకపోవటం అంటే ఇది మీ అసమర్ధత కాదా ? అని మాధవి ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో దోచుకొని, అభివృద్ధిని మరిచిన వైకాపాకు బుద్ధి చెప్పాలని మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తెల్లగోర్ల అప్పారావు, జనసేన అధ్యక్షుడు మామిడి రామారావు, బీజేపీ అధ్యక్షుడు నాగ మల్లేశ్వరావు, కసుకుర్తి హనుమంతరావు,సింహాద్రి కనకాచారి, రవి, నల్లూరి శ్రీనివాస్ రావు, శివాజీ, కొండలు, మస్తాన్ వలి,మాధవరావు, శివ, చిరంజీవి, ప్రసాద్, సాంబయ్య, తేజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి వస్తేనే సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వస్తేనే పల్నాడు జిల్లాలో సాగు, తాగు నీటి కష్టాలు తీరుతాయని నరసరావుపేట తెదేపా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గురజాల నియోజకవర్గం మాచవరంలో నిర్వహించిన ఎన్డీయే కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణానదికి వరదలు వస్తే దిగువకు నీరు వస్తుందని సమస్యను ముందుగానే గుర్తించి చంద్రబాబు పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించారన్నారు. గురజాల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మాచర్లతోపాటు చిలకలూరిపేటలో కూడా తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పల్నాడు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు ఇచ్చే పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమిపై వైకాపా అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. మైనార్టీలు సహా అన్ని వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "20 ఏళ్లు అధికారంలో ఉంటాం, తెదేపా లేకుండా చేస్తామన్న వైకాపా ఐదేళ్లకే శాశ్వతంగా అధికారం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కాసు మహేశ్‌రెడ్డి అరాచకాలు ఇన్నీ ఇన్ని కావు. పోలీసులను అడ్డు పెట్టుకొని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. తెదేపా అభివృద్ధిని కోరుకుంటోంది.. అరాచకాలను కాదు" అని పేర్కొన్నారు.

# ఛాన్స్ ఇచ్చిన ప్రజలపై జగన్ వేధింపులు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** 'పాదయాత్ర చేసి ఒక్క ఛాన్స్ అని అడిగిన జగన్ ను నమ్మి ప్రజలు ఓట్లేస్తే చివరకు ఆ ప్రజలనే ఈ జగన్ కక్షపూరితంగా వేదిస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. చేబ్రోలు మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర గారితో కలిసి డాక్టర్ పెమ్మసాని మంగళవారం పర్యటించారు. కాగా చేబ్రోలు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన ప్రచార ముగింపు సభలో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ల నరేంద్ర గార్లు మాట్లాడారు. పెమ్మసాని చంద్రశేఖర్: ఈ సభకు వచ్చిన జనాన్ని చూస్తే వైసీపీ ప్రభుత్వానికి నిద్ర పట్టదని సభకు విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2019లో ఒక్క ఛాన్స్ అని పాదయాత్ర చేసి మరీ అడిగిన జగన్ ను చూసి, పోనీ లే పాపమని ప్రజలంతా ఓట్లు వేశారన్నారు. 151 ఒక సీట్లు గెలిచిన తర్వాత కనీస కృతజ్ఞత లేకుండా ఈ జగన్ ప్రభుత్వం ప్రజలపై కక్షపూరితంగా వేధింపులకు గురిచేస్తోందని తెలిపారు. ప్రజాధనంతో నిర్మించి ప్రజా వేదిక ఏ పాపం చేసిందని ఆ కట్టడాన్ని కూల్చే హక్కు మీకు ఎక్కడిదని జగన్ ను ఈ సందర్భంగా పెమ్మసాని ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణం కోసం ఇస్తే, భూముల ధరలు పెరిగేలా అభివృద్ధి చేసి, ప్రజల బాగోగులు చూడాల్సిన బాధ్యతను జగన్ మరిచిపోయారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూ.12 వేల కోట్లను ప్రతి ఇంటికి నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వటం చేతకాక ఈ జగన్ ప్రభుత్వం వచ్చిన నిధులను చేజేతుల వదిలేసింది అని ఈ ప్రభుత్వ విధానాన్ని పెమ్మసాని ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకోలేని రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ 27వ స్థానంలో నిలబడిందని అని చెప్పడానికి సిగ్గుగా ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఏం తప్పు చేశారని ఆయన తిడుతున్నారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. జగన్ ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ పవన్ తన వెంట్రుక కూడా పీకలేరు అన్నారు, రాబోయే రోజుల్లో వెంట్రుక కాదు జగన్, త్వరలోనే మా ప్రజలు మీకు బోడిగుండు కొట్టబోతున్నారని ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు.

**ధూళిపాళ్ల నరేంద్ర:** 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం హయాంలో 25 వేలు జనాభా ఉన్న ఈ చేబ్రోలు మండలంలో ఏ న్యాయం జరిగిందని ప్రశ్నించారు. ఐదేళ్లు పాలించమని జగన్ చేతిలో మన నియోజక వర్గాన్ని పెడితే చేతిలో మద్యం బాటిల్ పెట్టారని ఎద్దేవా చేశారు. చేబ్రోలు మండలం అంటేనే పురాతనమైన దేవాలయాలకు ప్రసిద్ధి, అలాంటిది ఆ దేవాలయాల ముందు కూడా మద్యం షాపులు పెట్టించి వ్యాపారం చేసిన ఘనత ఈ జగన్ ప్రభుత్వానిది అని అన్నారు. జగన్ నొక్కిన బటన్ నొక్కు భృతో చేబ్రోలు మండలంలో ఏ ఒక్కరైనా లక్షాధికారి అయితే చూపించాలని, నిజంగా చూపిస్తే జగన్ కు సెంటర్లో సన్మానం చేస్తానని నరేంద్ర కుమార్ సవాల్ విసిరారు. చేబ్రోలు బ్రిడ్జి వద్ద రెండు కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా నేను ప్రజాసేవ చేస్తూనే ఉన్నాను. ప్రజల సహకారంతో ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటాను. ఓటు అనే మీ ఆయుధంతో నీ జగన్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలి, సైకిల్ కి ఓటెయ్యాలి అని కోరారు.

**నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ వడ్రానం మార్కండేయులు:** రాష్ట్ర 'భవిష్యత్తు కోసం ఆయన టిడిపి వెన్నంటి ఉండి నడిపిస్తున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనార్థం ఆయన తన ఆశయాలు పక్కనపెట్టి పనిచేస్తున్నారు. ఒక బలమైన ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు పెమ్మసాని చంద్రశేఖర్. 25 ఏళ్ళ మెరుగురామంగా ప్రజలకు సేవ అందించిన ధూళిపాళ్ల నాయకత్వంపై ప్రజలకు నమ్మకం ఉంది. ఇద్దరిని గెలిపించే దిశగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ రెండు ఓట్లు సైకిల్ పై వేసి తప్పకుండా గెలిపించాలి.' అని మార్కండేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణ కార్మికులకు స్వర్ణ యుగం టీడీపీతోనే సాధ్యం!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గం చైత్ర సెంటర్ గంటలమ్మ చెట్టు వీధిలో సుమారు 100 కుటుంబాలు వైసీపీకి చెందిన స్వర్ణ కార్మికులు సంఘ నేతలు వైసీపీని వీడి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ నసీర్ చేతుల మీదగా కండువాలు కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో నసీర్ మాట్లాడుతూ స్వర్ణ కార్మికులకు ఎప్పుడు నేను తోడుగా ఉంటా గత ఐదేళ్లుగా స్వర్ణ కార్మికులు పన్నులు లేక ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్నారు రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్ని విధాలుగా స్వర్ణ కార్మికులకు తోడుగా ఉంటాం. వారి జీవనోపాధి మెరుగు పడేలా కృషి చేస్తాం. స్వర్ణ కార్మికులు అభివృద్ధి చెందాలంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం. ఈ కార్యక్రమంలో దేవరకొండ సాయి, ఈశ్వర్, రాజశేఖర్, బ్రహ్మం,అయ్యప్ప వారి మిత్రబృందం తెలుగుదేశం పార్టీలో చేరారు.

## నందిగామ కాంగ్రెస్ అభ్యర్థిగా మంద వజ్రయ్య



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** ప్రముఖ న్యాయవాదిగా పనిచేస్తున్న మంద వజ్రయ్య ఎప్పటినుంచో కాంగ్రెస్ నే నమ్ముకుని ఉన్న మంద వజ్రయ్యకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి జాబితాలలో ఆయన పేరు ఖరారు చేసింది. ఆయన కుటుంబం నేపథ్యం కాలేజీ స్థాయి నుండి కాంగ్రెస్ విద్యార్థి సంఘంలో పాల్గొన్న నాయకుడిగా అంచలంచెలుగా కాంగ్రెస్ లో ఉన్నత పదవులను అలంకరించిన వజ్రయ్య అటు కంచికచర్ల గ్రామంలో నివాసం ఉంటూ ప్రజలతో మమేకమై చందర్లపాడు గ్రామంలో ప్రజలతో అనేక పరిచయాలు ఉన్న వ్యక్తి పుట్టినిల్లు వీరులపాడు మండలం తల్లిది కావడంతో ఆయనకు అక్కడ బలం చేకూరుతుందన్న వాదనలు వినిపిస్తు న్నాయి. ఒకపక్క సౌమ్యుడు, న్యాయవాదిగా ప్రజలకు అనేక సేవలందిస్తూ, ప్రజల్లోనే ఉంటున్నాడని వాదనలు వినిపిస్తున్నాయి.ప్రముఖ న్యాయవాది మంద వజ్రయ్య మాట్లాడుతూ ఇటు టీడీపీ, అటు జనసేనతో బిజెపి పొత్తు బహిరంగంగానే పెట్టుకుని, జగన్ని ఒక మాట కూడా అనలేదని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని బహిరంగ పొత్తు, రహస్య పొత్తు అని ప్రజలకు అర్థమైందని తెలిపారు.ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఉండేదని, మైకులు పెట్టి ప్రత్యేక హోదాపై ఊదరగొట్టారని వైసీపీ ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా ప్రజలు మేల్కొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కేవలం ప్రత్యేక హోదా ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.



## ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి

అవనిగడ్డ మేజర్ న్యూస్ : తక్షణమే ఇంటింటికి పింఛన్ల పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవికి వినతిపత్రం అందించారు. మంగళవారం చిట్టిబాబు టీడీపీ నేతలతో కలిసి పింఛన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఏ విధమైన ఆంక్షలు పెట్టలేదని, రాజకీయ దుష్ప్రయోజనం కోసం వైసిపి వృద్ధులతో ఆడుకుంటుందని, వికలాంగులు, వృద్ధులు, ఏ విధమైన ఇబ్బందులు పడకుండా వారి వారి ఇంటికి వెళ్ళి పింఛన్ పంపిణీ చేయాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పింఛన్ పంపిణీ చేపట్టి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తక్షణమే అమలుచేయాలన్నారు. ఎండల సమయంలో పింఛన్ దారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామ సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కర్రా సుధాకర్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కోట సాయి, విశ్వనాధుని మురళి, ఘంటశాల రాజమోహన్‌రావు, ముల్లపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మంలో జనసేనకే సీటు కేటాయించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థులకే సీటు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అవనిగడ్డ నియోజకవర్గం అనగానే దివిసీమలోని 1977 పెనుతుఫాన్ గుర్తుకు వస్తుందని ఆ తుఫానులో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ చేసిన సేవలు నేడు ప్రతి ఒక్కరికి గుర్తు ఉన్నాయన్నారు. నాగాయలంకలోని దీనదయాళ్‌పురం అనే గ్రామంలో సర్వం కోల్పోయిన ప్రజలకు వెంటనే 96 గృహాలు నిర్మించి ఆ గ్రామానికి అన్ని మౌళిక వసతులు కల్పించి, నాగాయలంకలో దీనదయాళ్ ఆసుపత్రి నిర్మించి నేటికి సేవలందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బిజెపి ఆధ్వర్యంలో పులిగడ్డ-పునుమూడి వంతెన, దివిసీమ తీరప్రాంత కరకట్ట నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం, రాష్ట్రంలో ప్రజాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న సమయంలో రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశం పార్టీలు ఎన్.డి.ఎ లో చేరడం సీటు ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలు నమ్మలేకపోతున్నామని పొత్తు ధర్మంలో జనసేన పార్టీ వారికే అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని, తెలుగుదేశం, జనసేన పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లకు విన్నవించుకుంటున్నామన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీలోనికి వచ్చిన మండలి ఈ నియోజకవర్గానికి ఏం సాధించారని ప్రశ్నించారు. 2014లో పొత్తు ధర్మం ప్రకారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మండలిని గెలిపించినప్పటిని భారతీయ జనతా పార్టీని పట్టించుకోలేదు సరికదా.....బిజెపి నేతలు ఇబ్బందులు ఎదుర్కోనే విధంగా చేసినటువంటి ఘనత మండలికి ఉందని గతంలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు కూడా బిజెపికి కాంగ్రెస్‌కు పట్టిన గతే పడుతుందని చెప్పిన మాటలు నేటికి ఎవరూ మర్చిపోలేదన్నారు. జనసేనకి సీటు కేటాయిస్తే గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కిసాన్ మోర్చ కన్వీనర్ భూపతి సుబ్రహ్మణ్యం, కృష్ణాజిల్లా ఓబిసి మోర్చ ఆర్.టి.సెల్ కన్వీనర్ కొండవీటి రామకృష్ణ, నియోజకవర్గ బిజెపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జరిగిందన్నారు. మిత్రపక్షం అయిన జనసేన పార్టీకి అవనిగడ్డ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించడం జరగ్గా, జనసేనలో పోటీ చేయగల అభ్యర్థులు ఉన్నప్పటికి తెలుగుదేశం నుండి వలస వచ్చిన మండలి బుద్ధప్రసాద్‌కు జనసేన పార్టీ తరుపున

## ప్రతిభ వుంటేనే పెద్ద సంస్థలో అవకాశం

### హెటిరో డ్రగ్స్ ప్రాంగణ ఎంపికలు

### 50 మంది విద్యార్థులు ఎంపిక

### రెండు రోజుల్లో వంద మంది కి పైగా ఉద్యోగాలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్:** రెండు రోజుల్లో కృష్ణా విశ్వవిద్యాలయం నుండి వంద మంది కి పైగా విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో అర్హత సాధించి ఉద్యోగాలు పొందటం చాలా సంతోషంగా, గర్వంగా ఉందని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అన్నారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హెటెరో డ్రగ్స్ ఆధ్వర్యములో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఉద్యోగాలకు ఎంపికైన వారితో ఉపకులపతి ముఖాముఖి మాట్లాడారు. ప్రతిభ వున్న వారికే పెద్ద కంపెనీలలో అవకాశాలు దకుతాయన్నారు. ఉద్యోగాలు పొందిన వారు భవిష్యత్ లో చదువుకున్న విద్యా సంస్థను మరువరాదన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడే తత్వం అలవాటు చేసుకున్నవారు మరిన్ని అవకాశాలు పొందుతారని అన్నారు.రసాయన శాస్త్ర విభాగం, ఫార్మసీ కళాశాల విద్యార్థులు వంద మంది హాజరు కాగా 50 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, విభాగ అధిపతి డా ఆచార్య మారుతి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా రామశేఖర్ రెడ్డి, హెటిరో డ్రగ్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగం డిప్యూటీ మేనేజర్ శ్రీనివాసరావు, మనుఫ్యాక్చరింగ్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ వసంత్ రెడ్డి, సహాయ ఆచార్యులు డా హనుమంతరావు, డా అనిల్, డా రవి తదితరులు పాల్గొన్నారు.

# మొండితోక సోదరుల అరాచక పాలన పతాక స్థాయికి చేరుకుంది







**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** వైసీపీ రౌడీ మూకలు మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీ నేత నల్లాని కిశోర్ పై దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం డివిఆర్ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి కిషోర్ ను ఎన్డీయే కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రశ్నిస్తే భౌతికదాడులు చేస్తారా,ఎన్నికల ప్రచారంలో మూడు రాజధానులకు మీరు మద్దతు తెలియజేశారని కిషోర్ ప్రస్తావించడం తప్పా అని ప్రశ్నించారు.దానికి ఎన్నికల కోడు అమలులో ఉండగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరులు రాడ్లు తీసుకోని అతి కిరాతకంగా దారుణంగా దాడి చేశారు.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నందిగామ ప్రజలను ఏమి చేయదాల్చారు? ఈ సంఘటన పై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూర్తి బాధ్యత వహించాలి.అపార్ట్మెంట్ వాసులు అందరూ భయాందోళనలో ఉన్నారు. ప్రశ్నిస్తే కొట్టి చంపేస్తారా ? అడిగితే దాడులు చేస్తారా రాజధాని మీద వివరణ అడిగితే ఈ రకంగానా మీరు ప్రజలకు సమాధానం చెప్పేది.మళ్లీ మీరు వస్తే నందిగామ ఎలా ఉంటుందో మొండితోక సోదరులు కళ్ళకు కట్టినట్లు చూపించారు.ఒక మనిషి మీద భౌతికంగా విచక్షణ రహితంగా ఇంతమంది ఒకేసారి దాడి చేయడం ఎన్నికల కోడు ఉల్లంఘనే అవుతుంది.దోషులపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎన్నికల అధికారులు కూడా ఈ సంఘటనపై స్పందించి కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధనాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం






**పెదకాకాని మేజర్ న్యూస్ :** సమర్ధవంతమైన నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం అని యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పొన్నూరు అసెంబ్లీ రిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ ఏ. లక్ష్మీకుమారి అన్నారు. వివిఐటి కళాశాలలో ఎన్.ఎస్.ఎస్, స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన ఓటర్ల అవగాహన సదస్సుకు ఆర్ఓ లక్ష్మీకుమారి ముఖ్య అతిథిగా హాజరవ్వగా, పెదకాకాని ఎమ్మార్వో పి. రత్నం, ఎమ్.ఈ.ఓలు బలరాం నాయక్, శంకర్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఓటు హక్కుగల విద్యార్థులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజానికి మంచిచేసే నాయకులను ఎన్నుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమవంతు కర్తవ్యంగా ఇతరులకు మంచిచేయాలని ఓటు వినియోగంపై అవగాహన కలిగించాలని అన్నారు. ఎమ్మార్వో సి. రత్నం మాట్లడుతూ ఓటు చాల కీలకమైనదనీ, మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో నూతన ఓటర్లు తప్పనిసరిగా 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. తాము ఓటు వేయటమేకాకుండా ఇతరులకు అవగాహన కలిగించి ఓటు వేయించాలని కోరారు. ఈ సదస్సులో వివిఐటి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పోలింగ్ బూత్ నమూనా, ఓటు వినియోగం తెలియపరుస్తూ లఘునాటికను ప్రదర్శించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరిస్తామనీ, ప్రలోభాలకు ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకుంటామని "ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్ అధికారి డా.ఐ.ఎల్.జె. భక్తాసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరెద్దాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల సమన్వయంతో మారలా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతలు తెలిపారు. మంగళవారం గుంటూరు నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఒకే వేదిక పై టికెట్ ఆశించిన నేతలందరూ ఒకే వేదిక పై రావటంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసాయి. రానున్న రోజుల్లో సైకిల్ స్పీడ్ కి ఫ్యాన్ రెక్కలు విరగటం ఖాయమన్నారు. తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు.అనంతరం గళ్ళా మాధవి, కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేష్, సింహాద్రి కనకాచారి, మద్దిరాల మ్యాని,మానుకొండ శివ ప్రసాద్, మన్నవ సుబ్బారావు, ఏ.యస్ రామకృష్ణలు మాట్లాడుతూ... టీడీపీ మ్యాని ఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకొనివెళ్లటం, త్వరలో జరగ బోయే శంఖారావం కార్యక్రమాన్ని విజయ వంతం చేయటం, ఓటర్ వెరిఫికేషన్ పై ప్రధానంగా చర్చించారు. ఈ పలువురు మీ అందరి కృషితో ఎన్నికల్లో ఘన విజయం సాధిద్దాము. బిసిలకు పెద్దపీఠ వేసినందుకు నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మా టీడీపీ సైన్యం వారి కుట్రలను ధీటుగా ఎదురుకుంటాము. ప్రతి కార్యకర్త కూడా మన పిల్లల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయించే విధంగా వారిలో అవగాహన కల్పించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రవి శంకర్, తానా అధ్యక్షుడు - రవి శంకర్, సుఖవాసి శ్రీని వాస్ రావు, లాల్ వజీర్, కనపర్తి శ్రీనివాస్, రావిపాటి సాయి కృష్ణ, ఆడక శ్రీనివాస్ రావు, పప్పుల దేవదాస్ కొమ్మినేని కోటేశ్వరావు, మానం పద్మ శ్రీ, ఈరెంటి వర ప్రసాద్, దాసరి రమణ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.




## ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్‌లను ప్రకటించిన ఆకాష్

**విజయవాడ మేజర్ న్యూస్ :** టెస్ట్ ప్రిపరేటరీ సేవల్లో అగ్రగామిగా అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, ఈ ఏడాది అడ్మిషన్ల కోసం ఎడ్యు కేషన్ స్కాలర్ షిప్ లను ప్రకటించింది. ఇన్స్టంట్ అడ్మిషన్ కమ్ స్కాలర్ షిప్ టెస్ట్ (ఐఏసీఎస్టీ) ద్వారా మెడికల్, ఇంజనీరింగ్, ఫౌండేషన్ కోర్సుల్లో ప్రవే శాలకు 90 శాతం వరకు స్కాలర్ షిప్ లను అందించనున్నారు. అమర వీరులు, రక్షణ రంగ సిబ్బంది,తీవ్రవాద ప్రభావిత వ్యక్తుల పిల్లలకు అదనపు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నారు. ఐఏసీఎస్టీ ద్వారా విద్యార్థులకు తక్షణ స్కాలర్ షిప్, ప్రవేశం లభిస్తుంది. 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే ఈ పరీక్ష ఆన్లైన్ విధానంలో నిర్ణీత తేదీల్లో 60 నిమిషాల పాటు జరుగుతుందని ఆకాష్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. నరేష్ అన్నారు. బెంజ్ సర్కిల్లోని ఆకాష్ ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఐఏసీఎస్టీ వివరాలను తెలియజేశారు. 2014లో ప్రారం భమైన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 75 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని నరేష్ చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఆర్ హెడ్ వరుణ్ సోనీ, ఏపీ ఏరియా సేల్స్ హెడ్ ఈ రవికిరణ్ బ్రాంచ్ హెడ్ గోపీ గుంటి తదితరులు పాల్గొన్నారు. అనంతరం, ఐఏసీఎస్టీ బ్రోచర్లను వారు ఆవిష్కరించారు.

## కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు బదిలీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ రాజా బాబును కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ప్రతిపక్ష పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయగా వారిలో కలెక్టర్ రాజా బాబు ఉన్నారు. 2023 ఏప్రిల్ 15న కలెక్టర్‌గా రాజాబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈయన అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కట్టండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను పరిశీలించి పట్టం కట్టాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం అవనిగడ్డ బస్‌స్టాండ్, 3 వ వార్డు, పరిసర ప్రాంతాల్లో శాసన సభ్యులు అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు ప్రజలతో మమే కమై సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. బస్‌స్టాండ్‌లోని ప్రయాణికులను సైతం ఆత్మీయతగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు చేసే కపట రాజకీయ నాటకాలకు ప్రజలు ఖచ్చితంగా ఓట్ల రూపంలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాసంక్షేమ పాలనకు మనందరం కలిసి మరోకసారి పట్టం కడదామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మో హన్‌రెడ్డి నాయకత్వంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్ర శేఖర్‌కు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అయిన నాకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డి ఋణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చిం తలపూడి లక్ష్మీనారాయణ, గరికిపాటి కృష్ణారావు, ఎంప్లాయిస్ యూనియన్ ఆర్.టి.సి రిటైర్డ్ రాంప్రసాద్, పలువురు ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు.

# నైతిక ఓటింగ్ సందేశం ప్రతి ఓటరుకు చేరాలి




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా దుగ్గిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్. పార్టిసిపేషన్‌లో భాగంగా నూతనంగా ఓటు వేయబోతున్న కళాశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ ఓటును ఎటువంటి కుల మత రాజకీయ ప్రలోభాలకు లోనవ్వకుండా నిష్పక్ష పాతంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. యంగ్ ఓటింగ్ లో ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 85 సంవత్సరంల వయసు పైబడిన వారు దివ్యాంగులకు కల్పించిన హెూం ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ఓటు వేయుటకు వచ్చిన ప్పుడు పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని కావున ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవా లని అన్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో కూడా శత శాతం ఓట్లు నమోదు కావాలని తెలి యజేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు కానట్లయితే వెంటనే ఫారం సిక్స్ ఆన్లైన్‌లో లేదా బూత్ లెవెల్ అధికారుల్ని కలిసి నమోదు చేయించుకోవాలని రాజకుమారి సూచించారు. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఓటర్లను ఉత్సాహపరుస్తూ ముగ్గుల పోటీలు, పాటలు పోటీలు నిర్వహించారు .తదుపరి ఓటర్ల చేత ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఎటువంటి ప్రభావితం కాకుండా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు .నైతిక ఓటింగ్ సందేశం . బ్యాగ్స్ ద్వారా ప్రతి ఇంటికి చేరాలని తెలియజేశారు .ఓటర్లకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన ఓటర్లకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం దుగ్గిరాల మండలంలోని పోలింగ్ కేంద్రాలను మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఫాతిమా విద్యానికేతన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే మరియు ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే బుధవారం 03.04.2024 రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య సమయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ డెవలప్మెంట్ కోసం యాజమాన్యం చేసిన కృషి బహిర్గతం ముఖ్యంగా యూకేజీ నుంచే ఇంగ్లీష్ లాంగ్వేజ్ డెవలప్మెంట్ ఏ విధంగా కార్యక్రమాలు చేసాం ఏ విధంగా లాంగ్వేజ్ ఇంప్రూవ్ అయ్యారు అన్నది ప్రత్యక్షంగా రేపు ప్రోగ్రాంలో బహిరంగం గా చూపించబోతున్నాం యూకేజీ విద్యార్థుల సైతం మూడు ఛాయిస్‌లో కూడా వాక్యాలను వారే చెప్ప బోతున్నారు, అన్ని క్లాసులు సంబంధించిన విద్యా ర్థిని విద్యార్థులు వందల కొద్ది ఇంగ్లీష్ గ్రామర్ వాక్యాలను అన్ని టాపిక్స్ వారే అంతటివారే రూరల్ గా లౌకికంగా నిర్మించి చెప్పబోతున్నారు, టోటల్ గ్లామర్ అంతటినీ కూడా ఒక పదంతో అదే పదాన్ని అన్ని గ్లామర్ టాపిక్ తో ఉపయోగించి చెప్పడం అనేది కొత్త విధానం ఇవి విధానం ఈ ఫాతిమా విద్య నికేతన్ స్కూల్లో మొదలుపెట్టడం విద్యార్థులు ఇంగ్లీషులో అతి త్వరగా తేలిగ్గా సింపుల్ గా సామర్థ్యం కలిగి ఉంటారన్నారు, రేపు ఇదే విద్యార్థులకు చూపించబోతున్నాము విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యా యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కి వింత పత్రం అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు ఇతర పెన్షన్ లబ్ధిదా రులు కు ఇంటి వద్దనే పెన్షన్ అందించాలా చర్యలు తీసుకోవాలని వాలంటీర్లకు బదులుగా వేరే వారిని ఏర్పాటు చేయాలని అధికారులు కోరారు, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేస్తే కార్యక్రమాలనుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసింది, వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు , సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది, ఈ నేపథ్యంలో పెన్షన్ల సచివాల సిబ్బంది ద్వారా పం పిణీ చేస్తున్నట్లు ఆదేశించారు, ఆ పెన్షన్ లు సచివాలయ సిబ్బంది ద్వారా ఇల్లా వద్దనే పంపిణీ చేయాలని గ్రామ కార్యదర్శుల సేవలను వినియో గించుకొని లబ్ధిదారులకు ఇంటి వద్దనే పంపిణీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు, ఎంపీడీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాఘవేంద్ర, సిద్దయ్య, మద్రి రాజ్ కుమార్, అప్పారావు, దానయ్య, జానయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి పింఛన్ల పంపిణీ చేపట్టాలి - భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు నైజన్ న్యూస్: గతంలో మాదిరిగానే ఇంటింటికి వెళ్లి వృద్ధులు వితంతువుల దివ్యాంగుల తదితర అర్హులైన వారికి పింఛన్లను పంపిణీ చేయాలని వారు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని పెద్దకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ డిమాండ్ చేశారు. పెదకూరపాడు మండల ఎంపీడీవో మల్లేశ్వరికి జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్లను నగదు తదితర వాటిని పంపిణీ చేయడానికి వీలులేదని ఆదేశాలు జారీ అయ్యాయని ఈ నేపథ్యంలో ఇంటింటికి పింఛన్ల పంపిణీ కోసం సచివాలయాలు పంచాయితీ ఉద్యోగుల సేవలను వినియోగించు కోవాలని ఆయన కోరారు. సచివాల యాల వద్దకు వెళ్లాలని ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. పింఛన్లు పంపిణీ చేయలేకపోవటానికి చంద్రబాబు నాయుడు కారణమని వైకాపా చేస్తున్న ఆరోపణలు వారి కపట రాజకీయ క్రీడలో ఒక భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట న్యాయవాది సరిపుడి నాగేశ్వరరావు, అజీముల్లా, మక్కెనసాగర్ జాగర్లమూడి రఘు, రత్న, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా టీడీపీ నాయకుల ఎన్నికల ప్రచారం - గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహం

రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక బ్రహ్మం బావి సెంటర్లో రెండవ రోజు ప్రచారం ప్రారంభించారు, ఈ సందర్భంగా జులకంటి శోభ రాణి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాబోయేది ఎన్నిక కాదు, రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ కోసం జరుగుతున్న యుద్ధం అని సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కలిసి పనిచేసి బ్రహ్మారెడ్డి కి ఘన విజయం సాధించాలన్నారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యకర్తలంతా సమష్టిగా పని చేసి టీడీపీ కూటమి గెలిపించాలని కోరారు. జూలకంటి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత పార్టీ శ్రేణుల మీద ఉందని పేర్కొన్నారు. ఇంటింటికి ప్రచారంలో ప్రజలు బ్రమరదం పట్టారు, మిట్ట మధ్యాహ్నం లో కూడా ప్రచారం కొనసాగించారు, ప్రజల ఆదరణ చూస్తుంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుందని ఆశ వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చపారపు అప్పిరెడ్డి, వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజారెడ్డి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, కాయితి రవి, ఓరుగంటి ఇన్నారెడ్డి, మద్రి రాజ్ కుమార్, కవిత, చీకటి లక్ష్మి, జానయ్య, దానయ్య, వై రమేష్, బాలయ్య, శ్రీనివాసరావు, మామిడి శ్యామ్, నరమాల నరసింహారావు, అప్పయ్య, సిద్దయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచాలలో రోడ్డు షోలో పాల్గొన్న పెమ్మసాని, ధూళిపాళ్ల



గుంటూరు, మేజర్ న్యూస్ : మండే సూర్యున్ని అరచేతిలో పట్టి ఆపగలమా! పవన్ కళ్యాణ్‌ను ఇంట్లో ఉంచి ఆపగలరా! అని జగన్‌ను అడుగుతున్నాను. అభివృద్ధి రూపంలో నేను, నరేంద్ర కలిసి ఓటర్ల రుణం తీర్చుకుంటాం. అందరికీ తెలుసు కిలారు రోశయ్య ఈ ఐదేళ్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఏం పని చేశారని, ప్రజలకు ఏం మేలు చేశారని, ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నారు? ప్రజలకు సమాధానం ఇవ్వాలి. ధూళిపాళ్ల నరేంద్ర గారు: ఈ రాష్ట్రంలో వైకాపా అరాచకం పాలన అంతం కావాలి. అభివృద్ధి జరగాలి. వ్యవసాయం, తాగు, సాగునీటి సరఫరా, రైతాంగం, పరంగా ఈ ఐదేళ్లలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాము. కొడాలి నాని, అంబటి రాంబాబు లాంటి వాళ్లకి మంత్రి పదవి ఇవ్వటం, చంద్రబాబుని తిట్టించడం... ఈ ఐదేళ్లు ఇదే జరిగింది. నీళ్లు లేకపోవడం వలన తెల్ల జొన్న సాగు, దిగుబడి పడిపోయింది. వ్యవసాయం గురించి నీటి సరఫరా గురించి అవగాహన లేని మంత్రులకు ఉన్న ఒకే ఒక పని బూతులు తిట్టడం. టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి మంచాల గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాస రావు, జనసేన పార్టీ చేబ్రోలు మండలం అధ్యక్షుడు చందు శ్రీరాములు, పొన్నూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పున్నారావు, చేబ్రోలు మండల టిడిపి అధ్యక్షుడు మహిళా వెంకటరామరాజు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎండిఓ కి వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని పింఛన్దారులందరికీ. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందించాలని కోరుతూ మంగళవారం తెలుగుదేశం జనసేన మండల పార్టీ నాయకులు మండల పరిషత్ అధికారినికి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేసం నేని శ్రీ అనిత జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు ,దేవరపల్లి చంటి పసుపులేటి సాయి చైతన్య కాకబాబు, కాజా భాస్కరరావు కరీముల్లా, శ్రీనివాసరావు, కే.వాసు బాబు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గళం సభను విజయవంతం చేయండి



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల 6 తేదీన పెదకూరపాడు నియోజకవర్గంలో జరగనున్న ప్రజాగళం యాత్రను విజయవంతం చేయాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నటువంటి అన్ని హోదాలలోని నాయకులు కార్యకర్తలు ఛాలెంజ్ గా తీసుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క టెలికాన్ఫరెన్స్‌లో పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు , జోనల్ ఇన్చార్జి ఎమ్మెల్సీ చిరంజీవి రావు , తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, మరియు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు 1500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1,2 వార్డులలో వైసిపి ఇంటింటి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం నెహ్రూ నగర్ లోని 1,2 వార్డులో పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో సంక్షేమం కోసం వైఎస్ఆర్సిపి కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గట్ల అరుణ కోటిరెడ్డి, మేకపోతుల రామాంజిరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చవ్వా బాలస్వామి రెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, ట్రాక్టర్ కరిముల్లా తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్య తీసుకోవాలి

గుంటూరు మేజర్ న్యూస్ : జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు అందరూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లుతో పాటు, హెూం ఓటింగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా యాక్సెస్బుల్ (విభిన్న ప్రతిభావంతులు) ఎలక్షన్స్ మానిటరింగ్ కమిటీ (డీఎంసీఏఈ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో విభిన్న ప్రతిభావంతులందరూ (పీడబ్ల్యుడీ) ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాలో పీడబ్ల్యుడీ ఓటర్లను మార్క్ చేయటం జరిగిందన్నారు. దీని ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఉన్న పీడబ్ల్యుడీ ఓటర్లకు పోలింగ్ బూత్ లలో అవసరమై సౌకర్యాలు కల్పించటానికి రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లలో ర్యాంపు సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం కల్పించటం జరగిందని, దీని కోసం బూత్ లెవల్ అధికారులు పీడబ్ల్యుడీ ఓటర్లు అందరికీ 12డీ ఫారంలు అందిస్తారని అవసరమైన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం సక్షమ్ యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు అవగాహన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, డీఎంసీఏఈ సభ్యులు జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఏడీ సువార్త, జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి పి చెంచులక్ష్మీ, విజువల్లీ చాలెంజ్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కె సుబ్బారావు, నగరపాలక సంస్థ ఈఈ వివి కొండరెడ్డి, దాక్షిణ్య భావ సమితి ప్రిన్సిపల్ అరుణ, సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్ర ప్రిన్సిపల్ సిస్టర్ సగయాసెల్విదా పాల్గొన్నారు.

# సంగీత విద్వాంసులు నూర్‌బాషా సిద్దయ్యకు సత్కారం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కాళహస్తి కళావాహిని ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ హార్మోనిస్టు నూర్‌బాషా సిద్దయ్యను కాళహస్తి కళావాహిని పురస్కార సభ జరిగింది. సభకు ప్రముఖ రంగస్థల నటుడు దర్శకుడు యం.వి.యల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. సభలో ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, ప్రముఖ రంగస్థల నటుడు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, ప్రముఖ హార్మోనిస్టు సిరిగిరి సాంబశివరావు, సంస్థ ప్రదాన కార్యదర్శి పొతకమూరి తారకబ్రహ్మాచార్యులు, యన్. నరసింహాచారి తదితరులు పాల్గొని నూర్‌బాషా సిద్దయ్యను ఘనంగా సత్కరించారు.




నగరంలోని పలువురు కళాకారులు కళాసంస్థలు సిద్ధయ్యను సన్మానించారు. సభానంతరం నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారిచే తాంధ్ర సుబ్రహ్మణ్యం రచనకు యం. అర్జునరావు దర్శకత్వం వహించిన శ్రీ మహిషా సుర మర్దని పౌరా ణిక నాటకము ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కొమ్మూరి నాగేశ్వరరావు, టి. వీరబ్రహ్మంలు సంగీత సహకారం అందించారు. ఇందులో డి. శ్రీనివాసులు, యం. అర్జునరావు, యన్. గాబ్రియేలు, యు. రామమోహన రావు, జి. మధుసూధన రావు, యం. శ్రీనివాస్, యస్. గురునాధాచారి, సురభి వెంగమాంబ, సురభి రమాలక్ష్మి, ప్రియాంకలు చక్కని గాత్ర ధారణతో పద్యాలను రాగయుక్తంగా ఆలపించి, తమ నటనాచాతుర్యంతో ప్రేక్షకులను అలరించారు.

# పింఛన్లను ఇంటి వద్దనే అందజేయాలని వినతి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసి, పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయను న్నట్లు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ దారులకు వారి ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని టిడిపి జనసేన నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అంద జేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్, జనసేన మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, జిల్లా కార్యదర్శి రామిశెట్టి సైదారావు జిల్లా యూత్ కార్యదర్శి రామ్ సింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బీసీలకు గౌరవం, అవకాశాలు కల్పించింది తెలుగుదేశం మాత్రమే: బీసీ నాయకులు

గుంటూరు మేజర్ న్యూస్: వినుకొండ నియోజకవర్గంలో బీసీలను రెచ్చగొట్టే విధంగా బొల్లా బ్రహ్మనాయుడు ప్రేరేపించి కొంతమంది మా బీసీ నాయకుల చేత మాట్లాడిస్తున్నారని వినుకొండ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజండ్ల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, బీసీలకు వైకాపా తప్ప వేరే ఏ పార్టీ ఏం చేయలేదన్నట్లుగా ఏఎంసీ ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి మాట్లాడుతున్నారు, ఒక్కసారి ఆలోచించండి మీరు,బీసీలంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు. ఎక్కడినుంచో కాదు మీ ఊరు పమిడిపాడు నుంచే మాట్లాడుకుందాం. నీవు, నేను రాజకీయాల్లోకి రాకముందు నుంచే చిన్నందులు వారి సతీమణి జడ్పీటీసీగా చేశారు. నువ్వు రాజకీయంలోకి వచ్చాకే నంబుల గురునాథం అన్న ఎంపీపీగా చేశారు. నీతో పాటు ప్రతినిత్యం యాదవుల సత్రంలో చేసే ఉప్పలపాడు నివాసి మద్దుల సత్యనారాయణ యాదవ్..యార్డ్ వైస్ ఛైర్మన్ చేశాడు,తెలుగుదేశం పార్టీ నాయకుడు. నువ్వు ఏదో తెలుగుదేశం పార్టీ బీసీలకు చెయ్యలేదన్నట్లు మాట్లాడుతున్నావు. మీ పక్కనున్న ఊర్లో కొమ్మ ఉమాదేవి శ్రీనివాసరావు ఎంపీపీగా చేశారు. బీసీలంటేనే తెలుగుదేశం పార్టీ..మన నూజెండ్ల మండలం నీ పక్కగ్రామాల గురించే మాట్లాడాను. పెద్దదూరంగా మాట్లాడలేదు. ఆలోచించు...ఒక బీసీల అభ్యున్నతి కోసం పాటుపడిందంటే తెలుగుదేశం పార్టీ. ఓకే. ఏదో మన యాదవుల తరఫున అనిల్‌కుమార్ యాదవ్..వచ్చాడని అంటున్నావ్. ఏమన్నా జంగా కృష్ణమూర్తి ఎవరు అన్నా. ఏం మాట్లాడుతున్నావ్ అన్న నువ్వు. జంగా కృష్ణమూర్తితో నువ్వు కాడా తిరిగావు కదా. ఆయన 2 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచాడు. వైకాపా బీసీ సెల్ అధ్యక్షుడిగా పనిచేశారు. వైసీపీ కుటుంబానికి ఆయన అహర్నిషలు పని చేశారు. తర్వాత అతనికి టికెట్‌ఇవ్వలేకపోయారు. ఐనా వైసీపీకి వీరాభిమానిగా వైఎస్ చనిపోయినప్పుడు జంగా ఇడుపులపాయకు పాదయాత్ర చేశారు. ఆ కుటుంబం అంటే అంత అభిమానం. మాట్లాడేటప్పుడు కాస్త ఆలోచించి నిజాయితిగా మాట్లాడాలి అన్న. మీరు



చెప్పినట్లు అనిల్‌కుమార్ యాదవ్‌కి ఇస్తే సరిపోతుందా.? ఏమీ జంగా కృష్ణమూర్తితో మీరు మాట్లాడొచ్చు కదా. అవసరమైతే మన బీసీలందరి దగ్గర ఒక వినతిపత్రం తీసుకొని..జంగా కృష్ణమూర్తి ఇన్నిసార్లు పనిచేశారూ.. వారికి కచ్చితంగా ఇవ్వాలి. మన పల్నాడు జిల్లా వాసి ఇవ్వాలి కానీ, అనిల్‌కుమార్ యాదవ్‌కి ఎందుకన్నా. జంగా కృష్ణమూర్తికే ఇవ్వొచ్చు కదా. ఆయన చివరికి తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఎందుకంటే అతనికి న్యాయం జరగలే. అంత వీరవిధేయుడిగా ఉన్నా కూడా. ఇంకో మాట మాట్లాడుకుందాం. బీసీలంటే మేమే చేశాం..వైసీపీ పార్టే చేసిందని అంటున్నారు. రాజ్యాంగం ప్రకారంగా మనకి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఇచ్చింది 25శాతం. దాన్ని ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు నాయుడు 10 శాతం పెంచారు. ఇలాంటివి తెలుసుకొని మాట్లాడండి. పదేపదే మాట్లాడుతున్నావ్. మద్దుల సత్యంకి వైస్ ఛైర్మన్ ఇచ్చాకే..నీకు ఛైర్మన్ ఇచ్చారు. నువ్వు నేను బాగుపడితే కాదు. బీసీలంటే రాష్ట్రంలోని జనాభాలో సగం శాతం బీసీలే ఉన్నారు. అనేక కులాలు సగం శాతం ఉన్నాయి. ఈ కులంలో ఏ ఒక్కరికైనా బీసీలోన్ ఇచ్చారా.? చిన్నబ్బాయి . మిమ్మల్నే అడుగుతుంది. ఏ ఒక్క బీసీకైనా ఒక్క వ్యక్తి గానీ, ఒక కుటుంబం గానీ ఆర్థిక వ్యవస్థలో బాగుపడాలంటే వ్యవసాయం లేదా వ్యాపారం ఏదొటి చేయాలి ఆ కుటుంబం. వ్యవసాయం చేసేలా పెట్టుబడిగా ఏనాడైనా ఓ బీసీ కార్పొరేషన్లో లోను గానీ, మైనార్టీలకు గానీ, ఎస్సీ కార్పొరేషన్ల లోన్లు గానీ, ఏదైనా ఒక్కలోనైనా ఇచ్చారా మీరు. వ్యాపారకైనా ఒక్క లోన్ ఇచ్చారా.? ఎందుకన్నా ఈ వినుకొండ నియోజకవర్గంలో కల్లబొల్లి మాటలు చెబుతూ బీసీలను రెచ్చగొడుతున్నారు. ఆలోచిం చండి అన్న. బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అది గ్రహించండి. ఇక్కడేమే నర్సాపేటలో అరవింద్ బాబు..పల్నాడు జిల్లాలో ఆయనకిచ్చాం. కానీ, మీ వైసీపీ పార్టీ లోనే జంగా కృష్ణమూర్తికి ఏం ఇవ్వకపోతే..ఎటువంటి గౌరవం లేదని ఆయనే బయటకి వచ్చాడు. ఆలోచించండి. బీసీల మధ్య మనం రెచ్చగొట్టే అంశాలు వద్దు దయుంచి బీసీలకు ఎవరైతే ప్రాధాన్యత ఇచ్చారో వాళ్లని మనం గ్రహించాలి ఇప్పుడున్న పరిస్థితుల్లో. మా ఆంజనేయులు గారు నిధానపరుడు, సేవకుడు పది మందికి ఉపయోగపడాలి. ఏదైతే నేను జన్మభూమి రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాడు. అటువంటి వ్యక్తిని ఈ నియోజకవర్గం రానున్న రోజుల్లో..రేపు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతుంది. అది మీ కళ్ల ముందు అవుతుంది. కచ్చితంగా మేము గెలిపించి తీరుతాం. మా ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీలు కచ్చితంగా గెలిపించి తీరుతాం. అలాగే శ్రీ కృష్ణ దేవరాయలు గారు ఎందుకయ్యా చాలా సౌమ్యుడు..మంచిగా చదువుకున్న వ్యక్తి కచ్చితంగా సాధించాలనే కసితో వచ్చాడు. ఎంపీగా గెలిచాడు. అత్యధిక మెజార్టీతో గెలిచాడు. ఆయన ఫారెస్టు అనుమతులు తెచ్చాడు. నువ్వు ప్రతిసారి కొండమీదికెక్కి ఘాట్ రోడ్డు అని చూపించావ్ కదా..నిజంగా నువ్వు వరికెపుడి శిల కోసం చేస్తే ఎప్పుడైనా నువ్వు ఆ శిల దగ్గరికి పోయావా.? నేను ఫారెస్టు డిపార్ట్‌మెంట్ దగ్గర పనులు చేశాను..అనుమతులు తెచ్చాను.అని ఎప్పుడైనా నీ నోటితో మాట్లాడావా.? మా శ్రీకృష్ణ దేవరాయులు గారు చేశారు. చేశారు కాబట్టి పదేపదే చెప్పుకుంటున్నారు. ఎందుకయ్యా ఈ విధంగా మాట్లాడతావు. కచ్చితంగా శ్రీకృష్ణ దేవరాయలు గెలుపు తథ్యం. జీవీ ఆంజనేయులుకి ఈ జిల్లాలో అత్యధిక మెజారిటీ రావడం తథ్యం.. ఈ కార్యక్రమంలో బత్తుల సుబ్బారావు,గౌరబోయిన శివయ్య ,ఏడుకొండలు పాల్గొన్నారు.